# హృదయంలో న్యాయస్థానం

**డా॥ విష్వర్తి ప్రణవమూర్తి**

హనుమకొండ కోర్టు ఆదివారం రాజు అడిషనల్ మునిసిఫ్ కోర్టు చేరేపరికి 11 గంటలయింది.

బ్రిటిష్ కాలపు రాతి కట్టడం అయిదెకరాల కాంపౌండులో చుట్టూ వరండాలతో ముందు పొడవైన హాల్. హాల్‌లో గుండ్రటి బల్ల చుట్టూ నల్లకోట్లు, గౌన్లు వేసుకొన్న 20 మంది ప్లీడర్లు కూర్చున్నారు. వారి వెనుక ప్లీడరు గుమస్తాలు దొంతర్లకొద్దీ దస్తర్లను మోసుకొస్తూ వారి వారి ప్లీడర్ల చెవిలో ఏవో గుసగుసలాడుతున్నారు. ఖద్దరు చొక్కా పంచెలు కట్టుకొన్న మనుష్యులెక్కువగా ఉన్నారు. కొందరు గోడకానుకొని ఉన్న బెంచీలమీద కూర్చున్నారు. హాలంతా రణగొణ ధ్వనులతో నిండిపోయింది.

ఈ ఏర్పాటు వెనుక ఎర్రగుడ్డ పెట్టి గోడలా ఉన్న స్టేజీమీద జడ్జిగారి సింహాసనంలాంటి కుర్చీ ఉంది. దాని వెనుక మూడు సింహాలు ఉన్న ఇత్తడి పళ్ళెం గోడ మీద ఉంది. వాతావరణం క్రొత్తగా ఉంది రాజుకి.

కపుగంతుల లక్ష్మీపతిగారు కనబడగానే హమ్మయ్య అనుకొని 'నమస్కారం! ప్లీడరుగారు' అన్నాడు రాజు. "ఏమిటో సమన్లు తీస్సి చూడండి సార్" కాగితం అందించాడు. అటూ ఇటూ చూసి "నే చెపుతాను కంగారు పడకండి. సింపుల్ సూట్. అలా కూర్చోండి."

బుర్ర గోక్కుంటూ కూర్చున్నాడు రాజు బల్లమీద. ఒకరి తరువాత ఒకరు ఆ బల్లమీద కొస్తూ, కొంచెం అలా జరగండి అంటూ రాజుని బల్లకి ఒక మూలకి తోసేశారు.

ఇంతలో సైలెన్సు ప్లీజ్ అంటూ బంట్రోతు అరిచాడు. స్టేజి ముందు బల్లచుట్టూ, సైన్యం కోర్టు గుమస్తాలు చేరారు. హాలులో అందరూ లేచి నిలుచొని నమస్కారం చేశారు. స్టేజి ప్రక్కనున్న తలుపులోనుండి జడ్జిగారు నల్లగౌన్లో వచ్చి సభకి నమస్కారం చేసి కూర్చున్నారు. అందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.

స్టేజి ముందు గుమస్తా లేచి ఒక్కో ఫైలు తీస్తూ అరుస్తున్నాడు.

"ఓ యస్ 2 బై 206 యస్ యస్ కె ఫర్ ట్రయల్"

పొట్టిగా, లావుగా, పొట్టంతా పైకుండి దానిక్రిందుగా ఉన్న పాంటు, నల్ల కోటు గౌనుతో ఒక ప్లీడరు లేచాడు. కుడి భుజం పైకి క్రిందికి ఆడిస్తూ, (అలవాటు కాబోలు).

"వాట్ రెడీ యువరానర్. మా క్లయింట్‌కి ఒంట్లో బాగుండలేదు. మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చారు. యువర్ ఆనర్"

బంట్రోతు దానిని అందుకొని జడ్జిగారి ముందు పెట్టాడు. దాని మీద ఆయన వ్రాసిన దానిని అందుకొని గుమస్తా "పోస్టెడ్ ఆఫ్టర్ ఫిఫ్టీన్ డేస్ ఆన్ జూన్ 16"

"థాంక్సు యువరానర్" ప్లీడరుగారు కూర్చొన్నారు.

మళ్ళీ గుమస్తా "ఓ యస్. నంబర్ టెన్ బై నన్ నాట్ ఫోర్ ఫర్ ట్రయల్ వి. యస్. యన్. అండ్ యం.యస్.ఆర్"

ఇద్దరు ప్లీడర్లు లేచి "రెడీ యువనానర్" ముక్త కంఠంతో చెప్పారు.

గుమస్తా చెప్తే అందుకొని బంట్రోతు "పిల్లి సత్యనారాయణ! పిల్లి సత్యన్నారాయణ! పిల్లి సత్యన్నారాయణ!" ముమ్మారు అరిచాడు.

ఆరడుగుల దృఢమైన 30ఏండ్ల యువకుడు జులపాలు, గెడ్డం పెంచుకొని తెల్ల పాంటు మీద ఎర్ర చొక్కా టక్కు చేసుకొని సాఫీగా బోను ఎక్కాడు.

బంట్రోతు 'దేవుని ఎదుట ప్రమాణం చేసి నిజమే చెపుతాను అబద్దం చెప్పను' అని అతనితో ప్రమాణం చేయించాడు.

ఇద్దరిలో ఒక సన్నపాటి సీనియరు ప్లీడరు "మీ పేరు?" అడిగాడు.

"పిల్లి సత్యన్నారాయణ"

"మీ భార్య పేరు?"

"పిల్లి సావిత్రి"

"మీ పెళ్ళెప్పుడు జరిగింది"

"జూన్ పదహారు 1969"

"ఎన్నాళ్ళు కాపురం చేశారు?"

"రెండు నెలలు"

"తరువాత ఏమైంది?"

"శ్రైకలూరు పుట్టింటికని వెళ్ళింది. అక్కడి నుంచి శ్రీరామ చంద్రమూర్తి అనే అతనితో లేచి పోయింది"

"ఆవిడతో మళ్ళీ కాపురం చేస్తారా?"



"నేమండను. నాకు విడాకులు ఇప్పించండి"

"మీరిక వెళ్ళవచ్చు."

"నమస్కారం చేసి బోను దిగిపోయాడు.

"పిల్లి సావిత్రి! పిల్లి సావిత్రి! పిల్లి సావిత్రి" మళ్ళీ ముమ్మారు అరిచాడు బంట్రోతు.

ఇరవై ఐదేళ్ళ సావిత్రి ధైర్యంగా బోనెక్కింది. ప్రమాణం అయిన తరువాత ఆదే ప్లీడరు ఆవిడని ప్రశ్నిస్తున్నాడు.

ఏమడుగుతాడా! ఏమని జవాబిస్తుందా! అని రాజు శ్రద్ధగా వింటున్నాడు.

"మీ పూర్తి పేరు?"

"పిల్లి సావిత్రి"

"మీకు సత్యన్నారాయణకి పెళ్ళయిందా?"

"అయిందండి"

"ఎన్నాళ్ళు కాపురం చేశారు?"

"రెండు నెలలు"

"మీకు మీ భర్తతో కాపురం చేయటం ఇష్టం లేదా?"

"ఇష్టం లేదు" ఖచ్చితంగా చెప్పింది.

తన భార్య పార్వతి కూడ బోనెక్కి నలుగురిలో తన గురించి సిగ్గు విడిచి ఇలాగే చెప్పేస్తుందా?"

కడుపులో చేయిపెట్టి దేవినట్లయింది రాజుకి.

ఆవిడను ప్లీడరు ఇంకేమీ అడగ లేదు.

"సరే మీరిక వెళ్ళవచ్చు."

"సావిత్రి బోను దిగి పోయింది.

జడ్జి "మరొక సంవత్సరం టైమ్ కావాలా?"

ప్లీడరు "లేదు యువరానర్! ఇద్దరూ ఇష్టపడి విడిపోతున్నారు."

"జడ్జి "సరే. ఆర్డర్స్ టుమారో. నెక్స్ట్.

గుమస్తా మళ్ళీ "ఒ.యస్. ఫోర్ బై త్రీ నాట్ సిక్స్, నైన్టీ సిక్స్ డి 2 ఫర్ ట్రయల్" అరిచాడు.

క్రూరమైన చూపులతో తలనెరిసిన స్థూలకాయుడైన ఒక ప్లీడరు లేచి, "అయామ్ రెడీ యువరార్" అన్నాడు.

వెంటనే రాజు ప్లీడరు లక్ష్మీపతి కూడ లేచి "ఐ యామ్ ఫర్ డిటో" యువరానర్. "ఐ నీడ్ వడే టైమ్ యువరానర్" అన్నాడు.

జడ్జిగారి నుంచి కాగితాలు తీసుకొని గుమస్తా "కేస్ పోస్ట్పోన్డ్ టుమారో ఫర్ ట్రయల్" అరిచాడు.

రాజాగారు విడాకులిచ్చినావిడ భరణంకోసం చేసిన కేసు.వివరాలు సేకరించాలి. రేపు ఉదయం ఇక్కడికే త్వరగా రండి" బైటకు వచ్చేసి రాజాతో చెప్పేసి మరో కేసుందని హడావిడిగా వెళ్ళిపోయారు కప్పగంతుల లక్ష్మీపతి.

విడాకులు అన్నమాట తన నోటమ్మట ఎప్పుడూ రానేలేదు.

పార్వతి ఎంతకు తెగించింది? ఎంత క్రూరమైన మనిషి? నాతో ఉంటూ ఎంత నాటకమాడుతోంది? కోపం ఆణచుకోలేక పోతున్నాడు. రాజు తల దిమ్మెత్తి పోయింది. గుండెల్లో గుబులు బయలు దేరింది. చిరు చెమట్లు పోశాయి.

ఇంటికి రాగానే పార్వతి నవ్వుతూ తలుపు తీసింది. 'భోజనానికి రండి' అంటున్న పార్వతిని తీక్షణంగా చాలా సేపు కన్నార్పకుండా చూశాడు.

ఒంట్లో బాగుండలేదాండి?'

ఎంత వంచన! ఏమీ తెలియనట్లు ఎలా నటిస్తోందో! గుండెల్లో అగ్నిగోళాన్ని అణచుకుంటూ "బాగోలేదు" పక్కమీద కెళ్ళి ముసుగేసుకొని పడుకున్నాడు. ఒక ప్రక్క ఏడుపు కూడావస్తోంది.

* * * *

తనకి, రాధకి అక్రమ సంబంధం ఉన్నదని తెలిసినవాడు పార్వతి చాలా గొడవచేసింది.

అసలు రాధ బాధలన్నీ తన



See page 38

కనిపించిందామె ఆతగాడి కళ్ళకి.

ఒక స్టేజిలో అతిలోక సుందరని కూడా అనిపించింది. దాంచేముందు రెండీ... రాజా మెచ్చింది రంభ.

ఎప్పుడైతే ఆమె అతిలోక సుందరని కూడా అనిపించిందో ఆ క్షణంలోనే చిరంజీవి మనసులో ఓ చిన్నఆలోచన కూడా కలిగేసింది.

అంటే మరీ పెద్దఆలోచన కాదు గానీ పెళ్ళాడని ఆలోచ నన్నమాట.

బ్రహ్మచారి చిరంజీవి మనసుల్లో పెళ్ళాడని ఆలోచనలు తరుచు గానే కలుగుతుంటాయ్. అదే మంత విచిత్రం కాదు. అసలింతకీ ఒంటరిలో కలిగిన ఆ పెళ్ళాడని ఆలోచన ఏమిటయ్యా అంటే... ఈ స్నేహాన్ని మెల్లమెల్లిగా ప్రేమగా కన్వర్ట్ చేసేసి సులేఖని సొంతం చేసేసుకుంటే ఎలా ఉంటుందీ అన్న ఆశావీచిక.'

ఎలా ఉంటుందేమిటి? బ్రహ్మాండంగా ఉంటుంది! అని తనకు తానే సమాధానం చెప్పుకున్న చిరంజీవి ఆమె ఉత్తరానికి చాలా ఇదిగా రిప్లయ్ రాశాడీసారి.

ఇదిగా అంటే మరీ ప్రేమలేఖ టైపులో అని కాదుగాని, ఇంటర్లీనింగా ప్రేమలాంటి దేదో ధ్వనించేలా అన్నమాట!

చాలా మురిసిపోతూ సమాధానం రాసింది సులేఖ. మైమరచిపోతూ మరో లేఖని సంధించి వదిలేడు చిరంజీవి.

అలా ఓ అర్నెల్లు గడిచేసరికల్లా వాళ్ళ ఉత్తరస్నేహం దిన దిన ప్రవర్ధమానం చెందుతూ చాలా గట్టిపడిపోయింది. ఎంతగట్టి పడిపోయిందీ అంటే సాధారణంగా మన ఇళ్ళల్లో ఆడవాళ్ళు చేసే మైసూర్‌పాక్ అంత గట్టిగా గట్టిపడి పోయిందన్నమాట!

అయినప్పటికీ అదింకా ఉత్తర స్నేహంగానే ఉండిపోయింది తప్ప ప్రేమగా రూపాంతరం చెందలేదు. ఎందుకంటే ఇటు చిరంజీవి గానీ అటు సులేఖగానీ తమ ఉత్తరాల్లో ప్రేమటోన్‌ని ధ్వనింపజేసుకున్నారే తప్ప డైరెక్ట్‌గా ఆ విషయాన్ని ప్రస్తావించు కోలేదెప్పుడూ.

తను 'సై' అనాలే గాని ఆమెకూడా 'సై' అనేస్తుందని ఆమె ఉత్తరాల్ని బట్టి చిరంజీవికి చాలా స్పష్టంగానే తెలిసిపోయింది.

ఐనా అతను తొందరపడి 'ఐ లవ్ యూ' అన్న ముక్క లేఖాపూర్వకంగా ఆమెకు వెల్లడించకపోవడానికి కారణం... అదేదో ఆమెను ముఖతః కలుసుకున్నప్పుడే చెప్పాలన్న ఉబలాటం.

ఎలాగూ ఆమె కాదనదన్న ధీమా ఉన్నప్పుడు అనవసరంగా తొందరపడి మంచి అనుభూతిని ఎందుకు మిస్ చేసుకోవాలన్నది అతని ఉద్దేశం. అవును మరి... ప్రేయసి కళ్ళలోకి ఆరాధనా పూర్వకంగా చూస్తూ 'ఐ లవ్ యూ' అనేటపుడు కలిగే థ్రిల్... ఉత్తరంలో వ్యక్తం చేయడంలో ఉంటుందా?

ఇలా ఇంకో మూడు నెలలు గడిచిపోయేక... తన ప్రేమని ఆమె సమక్షంలో వ్యక్తం చేయడానికై ఓ శుభముహూర్తాన సులేఖవాళ్ళ ఊరికి ప్రయాణమయ్యాడు చిరంజీవి.

తమ ఇంటికి ఎలా రావాలో కొన్ని కొండగుర్తులు ఉత్తరాల ద్వారా ముందే చెప్పింది సులేఖ. అందుచేత బస్టాండ్‌లో బస్ దిగ్గానే ఎవ్వర్నీ ఎంక్వయిరీ చేయకుండా సదరు కొండగుర్తులు ఆధారంగా తనే స్వయంగా ఆమె ఇంటిని వెదుక్కుంటూ వెళ్ళాడు చిరంజీవి.

సులేఖానిలయం!

సులేఖలాగే ఆ ఇల్లుకూడా ఎంతో అందంగా ఉందనిపించింది చిరంజీవికి.

అతగాడు కాంపౌండ్ వాల్ గేటు తోసుకుని లోపలికి వెళ్తుంటే రోడ్డు మీద నిలబడ్డ ఓ నలుగు రైదుగురు యువకులు అతని కేసి చాలా ఈర్ష్యగా చూశారు.

అది గమనించిన చిరంజీవి 'కుళ్ళుబోతు వెధవలు... ఎలా చూస్తున్నారో చూడు. బహుశా వీళ్ళంతా సులేఖకి లైనెయ్యబోయి భంగపడిన బాపతులై ఉంటారు.' అనుకున్నాడు మనసులో.

చిరంజీవి గడపలో కాలెడు తుండగానే హాల్లో సోఫాలో కూర్చొని ఉన్న ఓ నడి వయస్కురాలు "ఎవరూ?" అంటూ ఎదురొచ్చింది.

సులేఖ తన ఉత్తరాల్లో ఎప్పుడూ జనరల్ టాపిక్సే తప్ప, తన ఫామిలీ గురించి ఏమీ రాయలేదు. స్వయంగా కలిసినప్పుడు ఎలాగూ తెలుస్తాయి కదాని చిరంజీవి కూడా ఆ విషయంలో పెద్దగా ఆసక్తి చూప లేదు. అందువల్ల ఆ వచ్చినావిడ ఖచ్చితంగా సులేఖ మదరేనని అనుకోలేక పోయాడు చిరంజీవి. బట్... అయ్యుండటానికే ఆస్కారం ఎక్కువని మాత్రం అనిపించింది.

"నమస్తే అండీ! నాపేరు చిరంజీవి. సులేఖగారి కోసం వచ్చాను" అన్నాడు చేతులు జోడిస్తూ.

"అలాగా అల్లుడుగారూ! అమ్మాయ్ లోపల స్నానం చేస్తోంది కూర్చోండి..." అంటూ గౌరవగా అతని చేతిలోంచి సూట్‌కేస్ అందు కొంది నడివయస్కురాలు.

అల్లుడుగారు?!!

అదిరిపోయాడు చిరంజీవి ఆమె సంబోధనకి!

వారెవ్వా! అయితే సులేఖ అప్పుడే తన విషయంలో ఓ నిర్ణయాని కొచ్చేసి ఇంట్లో కూడా అనౌన్స్ చేసేసిందన్నమాట! అనుకున్నాడానందంగా...

అదిరిపోవటం అయ్యాక.

"ఏం తీసుకుంటారు?" అడిగింది నడివయస్కురాలు.

"అబ్బే ఏం వద్దాంటే..." అంటూ బిడియంగా నవ్వేడు సోఫాలో కూర్చున్న చిరంజీవి.

సరే నవ్వట్టు తల పంకించి లోపలున్న సులేఖనుద్దేశించి బిగ్గరగా ఓ కేకేసిందా నడియస్కురాలు...

"అమ్మా సులేఖా! పొరుగూరి పాసింజరొచ్చేడు. తొందరగా ముస్తాబై రా..." "పాసింజర్!!?

చిరంజీవి మరోసారి అదిరి పోయాడు.

ఆ అదురుకి ఈసారతనికి ఏకంగా స్పృహే తప్పేసింది!

ఫూర్ ఫెలో... పెద్దాపురంలో మంచివాళ్ళుండరని కాదు గాని... ఇలా కూడా జరగొచ్చని ఊహించలేకపోవడం... అతని మూర్ఖత్వం కాకపోతే మరేవిటి? ❑❑




## పోలికలు ఒకటే మనిషి మాత్రం వేరు

సోఫియా లారెన్ గూర్చి అందరికీ తెలుసు. ఆమె ఫొటోలను బెడ్‌రూంల్లో దాచుకునే వారు. ఇక్కడున్న ఫొటో కూడా సోఫియా లారెన్‌దేనని అనుకుంటు న్నారు కదూ? కాదు.

ఈ ఫొటో సోఫియా డాబు జిది. అచ్చం సోఫియా లారెన్‌లాగే ఉంటుందీమె.

సోఫియా లారెన్ లాగే తన సొగసులు ప్రదర్శిస్తూ ఇటలీ టీ.వీ.లో ధృవతారలా వెలిగి పోతుంది. ఒక సీరియల్‌లో రెస్టారెంట్‌లోని వెయిట్రెస్‌లా నటిస్తూ తన అందాలను ఈ విధంగా బహిర్గతం చేస్తోంది.




"రాత్రి మీ ఇంట్లో దొంగలు పడ్డారా!
ఏం పట్టుకెళ్ళారు వదినా"
"మేమెంతగానో ప్రేమతో చూస్తున్న 'పల్లకి' పత్రిక పట్టుకెళ్ళారు వదినా"
!!!

శ్రీ ఆర్. నాగవేన్ప్రోలు